| Tariff | |
|---|---|
| Law | |
| IT | |
| CA | |
| EAS | |
| R.O. | |

Secretary

Member T

Member F

Chairman

పేరు : B. నర్సింహా రెడ్డి
ఫోన్ : గ్రా॥ కాసాల
మం॥ హత్నూర
అడ్రస్ : జి॥ మెదక్
9441065337.

గౌరవ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సమక్షమునకు..
శ్రీయుత గౌరవనీయులైన కార్యదర్శి,
టి.ఎస్.ఇ.ఆర్.సి. గారికి,

విషయము : 2015-16 టారిఫ్ కొరకు అభ్యంతరాలు – సలహాలు

విద్యుత్ షాక్‌తో మరణించిన వారందరికి సంతాప సూచకంగా 2 ని॥లు మౌనం పాటిద్దాం.

విద్యుత్ సంస్థలను కాపాడుకుందాం!

కేంద్ర ప్రభుత్వము సమీప భవిష్యత్తులో డిస్ట్రిబ్యూషన్ ఇతర సేవల కొరకై ప్రైవేట్ సంస్థలకు అనుమతించాలనే ఆలోచనలో ఉన్నది. ప్రైవేట్ సంస్థలు ప్రవేశించిన తరువాత ప్రభుత్వరంగ సంస్థల కార్యకలాపాలు, వ్యాపారాలను నిరోధించడానికి ప్రైవేట్ వారు వారి సమర్థతను ప్రదర్శిస్తారు. వీరి కుయుక్తులు కూడా అమలు చేస్తారు. కావున ప్రభుత్వరంగ సంస్థలైన డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో పారదర్శకతను పెంచుతూ ప్రస్తుతం ఉన్న విశృంఖలమైన అవినీతిని కట్టడి చేసి జవాబుదారీతనాన్ని పెంచుతూ నిజాయతీపరులైన అధికారులకు ప్రాధాన్యత ఇచ్చి సంస్థ సమర్థతను పెంచుకోవలసిన అవసరం, బాధ్యత ఉంది. కావున డిస్కమ్‌లకు తగిన మార్గదర్శం ఇస్తూ నిఘా కూడా ఏర్పాటు చేయడానికి నియంత్రణ మండలి ద్వారా వ్యవస్థను (ఒక డైరెక్టర్; ఈ రంగంలో అనుభవం గల స్వచ్ఛంద సేవకుడు) (Consumer Welfare Performance Improvement) ఏర్పాటు చేసి, సంస్థను వినియోగదారునికి మరియు ఉపాధి పొందుతున్న, ఉపాధి ఆశిస్తున్న వారికి [illegible] ప్రార్థిస్తున్నాము.

TSERC, HYDERABAD
INWARD
5 MAR 2015
No. 384 Signature

విద్యుత్ వలన జరిగే దుర్మరణాలు :

దుర్మరణాలకు కారణం :

(i) రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా

(ii) లైన్‌ల ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణా లోపం

(iii) క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో స్పందించక పోవడం

(iv) ఉన్నతాధికారులు (దుర్మరణాలకు) ప్రజల ప్రాణాలకు విలువ నీయకపోవడం, కనీసం దుర్మరణం తర్వాత సంఘటనా జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించక పోవడం.

(v) ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ నిర్వహణ (తగినంత తేమ లేకపోవడం) లేకపోవడం.

(vi) భూమికి అంటేటట్లుగా కండక్టర్ వేలాడడం, స్తంభమునకు, స్తంభమునకు మధ్య దూరం ఎక్కువగా ఉండటం, కండక్టర్‌ను రెండుగా చేసి ఎక్కువ దూరం లాగడం.

(vii) నాణ్యత పాటించకపోవడం.

సాయిరెడ్డిగూడెం శాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లాలో లింగారెడ్డి అలియాస్ ప్రశాంత్‌రెడ్డి అను 23 సంవత్సరాల వ్యక్తి కండక్టర్ పడి దుర్మరణం పాలయ్యాడు. ఇతడి గురించి ఎక్స్-గ్రేషియా ఇవ్వలేదని గత బహిరంగ విచారణలో ప్రశ్నిస్తే వారంలోగా చెల్లిస్తామని చెప్పి నెల తరువాత ఒక లక్ష రూపాయలను చెల్లించారు. గౌరవ సి.జి.ఆర్.ఎఫ్. వారు ఎక్స్‌గ్రేషియా అప్పటికే రెండు లక్షలుగా పెంచారు. అయినా ఒక లక్షనే ఇచ్చారు. కండక్టర్ తెగిపడి మనుషులు ప్రమాదానికి లోనై చనిపోతారని బి.కె.ఎస్. గ్రామ అధ్యక్షుడు ఎ.ఇ. గారికి అప్లికేషన్ ఇచ్చి రసీదు తీసుకున్న 31 రోజులకు ఈ దుర్మరణం జరిగింది. ఇది బాధ్యతా రాహిత్యంతో చేసిన హత్యగానే భావించి 10 లక్షల ప్రత్యేక ఎక్స్-గ్రేషియా చెల్లించాలని ప్రార్థిస్తున్నాం.

వ్యవసాయదారులకు ప్రభుత్వం తెలిపిన విధంగా 7 గం.ల విద్యుత్ సరఫరా చేయడంలో విఫలం చెందుతున్నారు. విధిగా 7 గం.ల విద్యుత్ సరఫరా చేయడానికి తగు చర్యలు గైకొనగలరని ప్రార్థిస్తున్నాము.

H.V.D.S. ట్రాన్స్‌ఫార్మర్ల ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది. 5 నుండి 6 వంతులు ఎక్కువ ఖర్చు అవుతుంది. వీటికి ఖర్చుపెట్టిన స్థాయిలో లాభం ఉండడం లేదు. కోట్లాది రూ.లు డబ్బు దుర్వినియోగం అవుతుంది. దీనిపై పునరాలోచన జరిపి ప్రజాధనాన్ని కాపాడగలరని ప్రార్థన. H.V.D.S. ట్రాన్స్‌ఫార్మర్లకు ఎర్త్ సరిగాలేక గ్రామాల్లోని చాలా ఇండ్లకు విద్యుత్ షాక్ వస్తుంది. దీనితో సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెడుతూ దుర్మరణం పాలవుతున్నారు. విద్యుత్ ఉపకరణాలు టి.వి. లాంటివి కూడా కాలిపోతున్నాయి.

D.T.R. మరమ్మత్తుల విషయంలో పారదర్శకత లోపించింది. అవినీతి ఎక్కువగా ఉండి, దీని నివారణ నిమిత్తమై ప్రతీ సెక్షన్ స్థాయిలో కేవలంగా ఈ పని నిమిత్తమై నలుగురు యువకులకు ఈ శిక్షణ ఇచ్చి రాత్రి ఇద్దరిని, పగలు ఇద్దరిని (Police Blue Coats) అందుబాటులో ఉంచి వినియోగదారుల ఫోన్ చేసిన వెంటనే వీరు అక్కడికి చేరుకుని (Pizza Delivery Boys) లాగా స్థానికంగా రిపేరు అయితే చేసిపెట్టాలి. లేకుంటే అట్టి డి.టి.ఆర్.ను మరమ్మత్తు కేంద్రానికి పంపించాలి. స్థానికంగా మరమ్మత్తు చేయగలిగే రిపేర్లను కూడా పూర్తిగా కాలిపోయినట్లుగా చూపించి బిల్లులు క్లెయిమ్ చేస్తున్నారు. దీనివలన ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ప్రతీ సెక్షన్‌లో ఒక TATA A.C. ను D.T.R. ట్రాన్స్‌పోర్టు నిమిత్తం అందుబాటులో ఉంచాలి.

క్షేత్రస్థాయిలో సిబ్బంది అయిన లైన్‌మెన్‌లను / హెల్పర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.

వ్యవసాయ వినియోగదారుల పైన గ్రామీణ గృహ వినియోగదారుల పైన క్షేత్రస్థాయి సిబ్బంది బిల్లులు వసూలు చేయడం కొరకు ఫ్యూజులు తొలగించడం స్టార్టర్లు తీసుకుపోవడం సర్వీస్ వైర్ తీసుకెళ్లి వ్యవసాయ పనులకు అంతరాయం కలిగిస్తున్నారు. ఈ దౌర్జన్యాలను ఆపాలి. లక్షలాది రూపాయలు బకాయి ఉన్న వినియోగదారుల నుండి వసూలుకు తక్షణ చర్యలు గైకొనాలి.

హైదరాబాద్ సౌత్ సర్కిల్‌లో 2013 సంవత్సరాలలో 47.55% నష్టంగా డిస్కమ్‌లు వారు తెలిపారు. దీనిని తగ్గించడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ప్రస్తుత నష్టం ఎంత? ఎంత నష్టాన్ని తగ్గించారు. భవిష్యత్‌లో ఏ చర్యలు తీసుకుంటారో తెలిపి నష్టాన్ని తగ్గించగలరు.

టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఏ జిల్లాల్లో ఎన్ని కంప్లెయింట్స్ వచ్చినవి. టోల్ ఫ్రీ నెం. 1800 425 3600 మరియు 1800 425 0028 వినియోగదారులకు తెలియజేయడానికి చర్యలు గైకొనాలి. గతంలో ప్రతి లైన్‌మెన్‌కు లీటర్ కలర్ డబ్బా – రెండు బ్రష్‌లు డిస్కంల వారు ఇచ్చి హెల్పర్‌తో ప్రతీ గ్రామంలో బిల్ వసూలు కేంద్రంలో మరియు ట్రాన్స్‌ఫారమ్‌పై టోల్ ఫ్రీ నెం. వ్రాయించండని మేము సలహా ఇచ్చాము, అటువంటి పని ఏమైనా జరిగిందా, భవిష్యత్తులో నెంబర్ వ్రాసే చర్యలు ఏమైనా తీసుకుంటారో తెలుపగలరు. T.S. N.P.D.C.L. వారు రైతు మిత్ర ఫోన్ నెంబర్‌లు జిల్లా వారీగా ఇచ్చారు, తర్వాత ఆపివేసారు. రైతుమిత్ర వాహనం కూడా అందుబాటులోకి ఉన్నట్లు ఉంచి దానిని రద్దు చేసారు, అంటే రైతాంగానికి సమస్యలు లేకుండా చేసారా (లేదా) వీరి సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత మాకు లేదు అని ఆపివేశారా? అని కరీంనగర్ ఎస్.ఇ. గారిని అడిగితే కార్తికేయ మిశ్రా, సి.ఎం.డి. గారు వెళ్లారు, ఆ సౌకర్యాలు కూడా వారితో వెళ్లిపోయాయి అని వ్యంగ్యంగా తెలిపారు. వ్యక్తులు మారితే వ్యవస్థ కుంటుపడుతుందా? ఇటువంటి వ్యవస్థ కుంటుపడకుండా తగిన చర్యలు తీసుకోగలరని కోరుచున్నాము. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే ఫోన్ ఎత్తరు. ఎత్తితే ఈ నెంబర్ ఎవరు ఇచ్చారు? ఎ.ఇ. గారికి చెప్పండి అని అసంబద్ధమైన ప్రశ్నలు వేస్తారు. 1800 425 0028

మరియు 1800 425 3600కు వచ్చిన ఫిర్యాదులన్నింటికీ వారి ఫిర్యాదు సంఖ్య, తరువాత చర్యలు, ఫిర్యాదుదారుని సెల్‌ఫోన్‌కు మెసేజ్ ద్వారా సందేశాలు పంపించే ఏర్పాటు చేయాలని విద్యుత్ నియంత్రణ మండలి వారిని ప్రార్థిస్తున్నాము. ఫిర్యాదును టోల్‌ఫ్రీ నెంబర్‌లో ఆటోమేటిక్‌గా కాకుండా ఆపరేటర్ ద్వారా తీసుకోవాలి. వ్యవసాయదారులకు ఆటోమేటిక్ ద్వారా కంప్లైయింట్‌లు చేయడం సాధ్యం కావడం లేదు. సంభాషణలు రికార్డు అయ్యే ఏర్పాటు చేయాలి.

గ్రామీణ ప్రాంతాలలో గృహ మరియు ఇతర వినియోగదారుల కొరకు పట్టణాల్లో మాదిరిగా విద్యుత్ సరఫరా చేయాలి. గ్రామీణ ప్రాంత ప్రజలను రెండవ తరగతి ప్రజలుగా చూడరాదు.

మాతృభాష అమలు : మాతృభాష అమలుకు తగిన చొరవ చూపించాలి.

డిస్కమ్ వారు సరఫరా చేసే A.R.R. లు ఇతరాలు మరియు విద్యుత్ నియంత్రణ మండలి వారు ఇచ్చే టారీఫ్ ఆర్డర్‌ను కూడా తెలుగులో ముద్రించి ఇవ్వాలని గతంలో కూడా తమరికి విన్నవించుకున్నాం. వెంటనే అమలుకు తగిన చొరవ చర్యలు తీసుకోవాలని విద్యుత్ నియంత్రణ మండలిని ప్రార్థిస్తున్నాము.

విద్యుత్ ఉపకరణాలు, పంపిణీ సంస్థలు సరఫరా చేసేటివి వ్యవసాయానికి మరియు ఇతరములు వేర్వేరు రంగులు కొనుగోలు చేయాలి. వినియోగదారునికి సరఫరా చేసిన తర్వాత వినియోగ దారుని సంతకం తన సర్వీసు వద్ద ఏ మెటీరియల్ ఎంత వాడారు అని వినియోగ ధృవీకరణ పత్రం (Utilisation Certificate from Consumer) తీసుకోవాలి. Interpolls, System Improvement సంబంధించిన మెటీరియల్ ఎక్కువగా దుర్వినియోగం అవుతుంది. ధాని వలన సంస్థ మరియు వినియోగదారులు నష్టపోవడం జరుగుతుంది.

సామూహిక (Community) అవసరాల కొరకు వాడిని సామాగ్రి కొరకు కనీసం ఆ ప్రాంత వినియోగదారులు ముగ్గురు సంతకం తీసుకున్న తర్వాత పని ముగిసినట్లు భావించాలి. పారదర్శకంగా పనులు జరిగే ఏర్పాటుకు తగు చర్యలు గైకొనాలని తమరిని వినమ్రంగా ప్రార్థిస్తున్నాం.

చక్కెర మిల్లులు విద్యుత్ ఉత్పత్తికి దూరంగా ఉంటున్నాయి. వారికి తగిన రేటు ఇచ్చి విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సహించాలి. రేటు ప్రస్తుత కొనుగోలు ధరలతో దాదాపు సరిపోయేటట్లు నిర్ణయించి కొనుగోలు చేయాలి. ఎన్ని చక్కెర మిల్లుల వద్ద ఎంత విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు. ఏ ధరకు కొంటున్నారు, భవిష్యత్తులో కొనుగోలుకు ఇంకా అవకాశం ఎంత ఉంది? డిస్కం ద్వారా వివరాలు తెలుపమని, తదుపరి కొనుగోలు కొరకై తగిన చర్యలు గైకొనగలరని ప్రార్థిస్తున్నాం.

స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు వల్ల వినియోగదారులపై ఎక్కువ బారం పడుతుంది. దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాల వల్ల భారం తగ్గుతుంది. కావున స్వల్పకాలిక ఒప్పందాల కొనుగోలుకు 5% కన్నా మించకుండా ఉండేటట్లుగా తగిన చర్యలు గైకొనాలని ప్రార్థిస్తున్నాం.

సి.జి.ఆర్.ఎఫ్.లో కన్స్యూమర్ నెంబర్ ఒకరు, ముగ్గురు డిస్కమ్ అధికారులుగా ఉంటున్నారు. చాలా సందర్భాలలో డిస్కమ్‌లకు లాభం చేయడానికి వినియోగదారునికి అన్యాయం చేయడం జరుగుతుంది. కావున డిస్కమ్ అధికారుల ప్రభావం తగ్గి వినియోగదారునికి న్యాయం చేకూర్చడానికై ఒక జ్యుడీషియల్ మెంబర్‌ను ఒక వినియోగదారుని సభ్యుని ఇద్దరినీ డిస్కమ్ అధికారులను నియమించాలని కోరుచున్నాము.

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ వాసి మద్దిరేటి డిస్కమ్ సేవాలోపం పైన తగిన చర్యలు తీసుకోవాలని సి.జి.ఆర్.ఎఫ్.ను ఆశ్రయించారు. సి.జి.ఆర్.ఎఫ్. వారు సేవాలోపం జరిగింది. మద్దిరేట్‌కి సేవాలోపం క్రింద రూ. 1,50,000/- లు చెల్లించండని తీర్పు ఇస్తే సిబ్బంది అడిగితే స్థానిక నాయకులను ఆశ్రయించి ఆ రైతుపై ఒత్తిడి తీసుకు వచ్చి అతి కొద్ది మొత్తం నగదును ఇచ్చి మొత్తం డబ్బులు ముట్టినది అని రసీదు తెచ్చాడు. కరీంనగర్ జిల్లాలో సి.జి.ఆర్.ఎఫ్. వారు వేసిన పెనాలిటీ నాకు అవసరం లేదని వ్రాయించుకొచ్చారు. ఇటువంటి అక్రమాలు జరగకుండా అట్టి అపరాధ రుసుమును సి.జి.ఆర్.ఎఫ్. ద్వారా వినియోగదారునికి చెక్ రూపంలోనే ఇప్పించే ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాము.

సి.జి.ఆర్.ఎఫ్. పైన వినియోగదారుల అవగాహన లేదు. దీని గురించి ప్రచారము సరిగా లేదు. ప్రతి బిల్ వెనుక తెలుగులో సి.జి.ఆర్.ఎఫ్. సౌకర్యము సేవల గురించి ప్రచురించాలి.

మెదక్ జిల్లాలో ........................ గ్రామం........................ మండలం. ................ కమ్యూనిటీ బావులకు సంబంధించి సర్వీసు ఛార్జ్ రూ. 30/- చొప్పున 4,300 రూ.లు చెల్లించాలని చెప్పారు. లైకండక్టర్‌ను కొన్ని చోట్ల స్తంభాలను కూడా డిస్కమ్‌ల వారు వేరే చోట వాడడానికి తీసుకెళ్లారు. అని పలుమార్లు బిల్లు వసూలుకు వచ్చిన సిబ్బందికి తెలిపాడు. అయినా అతనికి సంబంధించిన గృహ విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. 20 సంవత్సరాల నుండి ఉపయోగంలో లేని కనీసం లైన్ కూడా లేని దానికి బిల్లు వసూలు చేస్తున్నారు.

నల్గొండ జిల్లాలో సి.జి.ఆర్.ఎఫ్. వారి వద్దకు ఒక వినియోగదారుడు వచ్చి నా స్వంత ప్లాట్ (రెసిడెన్షియల్) లో డి.టి.ఆర్. వేసారు. దానిని తీయించడానికి కోర్టుకు వెళ్లి డిక్రీ తీసుకు వచ్చాను. దానిని డిస్కమ్ వారు ఇంప్లిమెంట్ చేయలేదు. డిక్రీని ఇంప్లిమెంట్ చేయాలని సి.జి.ఆర్.ఎఫ్. వద్దకు వస్తే సి.జి.ఆర్.ఎఫ్. వారు కూడా డిక్రీని అమలు చేయాలని ఆర్డర్ ఇచ్చారు. అయినా అమలు చేయలేదు. సంబంధిత వినియోగదారుడు కాంట్రాక్టర్‌కు రూ. 20,000/- ఇచ్చి పనిచేయించుకున్నారు. ఇటువంటి తప్పులకు బాధ్యతా రాహిత్యానికి ఎవరిని బాధ్యులు చేయాలి? ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలపాలి. టి.ఎస్.ఇ.ఆర్.సి. వారు స్పష్టంగా కఠిన చర్యల కొరకు ఉపక్రమించాలి.

పట్టణాలలోని అపార్టుమెంట్లలో కామన్ మీటర్‌కు సంబంధించి వినియోగదారులు ఎక్కువ మంది ఉంటారు. ఒక అపార్టుమెంట్‌లో 20 ప్లాట్స్ ఉంటే మీటర్ రీడింగ్ వినియోగం ఎంత ఉంటే అంతలో 20 భాగాలుగా వాడుకున్నట్లు అవుతుంది. కానీ రీడింగ్ నమోదు 20 మందికి ఒకే చోట వినియోగం రికార్డు అవుతుంది. కావున ఎక్కువ ప్లాన్‌లోకి వెళ్తుంది. దానికి అంత ఎక్కువ అతి రేటు వర్తిస్తుంది. ఇది భారంగా ఉంటుంది. నీటి వినియోగం విషయంలో అపార్టుమెంట్లకు వేరే టారిఫ్ ఉంది. అన్ని పట్టణాల్లోని మధ్య తరగతి ప్రజలకు భారం ఉండకుండా దానికి ప్రత్యేకమైన టారీఫ్‌లు అమలు చేయాలని ప్రార్థిస్తున్నాం.

నర్సరీ విషయంలో రూరల్ హార్టికల్చర్ నర్సరీ అని పదం ఆంధ్ర లాబీయిస్టులు చేర్పించినారు. హైదరాబాద్ పరిసరాల్లో ఉండే నర్సరీలకు వర్తించకూడదని ఇట్టి కుట్ర చేసినారు. దాని హార్టికల్చర్ నర్సరీ అని మార్చాలి. రూరల్ అనే పదం తీసివేయాలని ప్రార్థిస్తున్నాము.

మంచినీటి శుద్ధి మరియు సరఫరా కేంద్రాలను క్యాటగిరి-3 నుండి క్యాటగిరి-2 కు ఇ.ఆర్.సి. అనుమతి తీసుకోవడానికి డిస్కమ్‌లు మార్చారు. ప్రతి ప్రాణి గాలి తర్వాత అవసరమైన నీటి విషయంలో క్యాటగిరికి మార్చి త్రాగునాటి భారం పెంచడం, దానికి సబ్సిడీ రేటు నిర్ణయించాలని ప్రార్థిస్తున్నాను.

స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్లు, హెల్పర్లు / గిల్పర్లు ఎండిపోయిన బావుల వద్ద నుండి కండక్టర్‌ను పోల్స్‌ను సేకరించి వేరే అవసరాల కొరకు వచ్చిన వినియోగదారులకు అమ్ముకుంటున్నారు. దీనిని ప్రజలు గుర్తించి కంప్లైయింట్ చేస్తే (దొంగతనం జరిగినట్లు పోలీస్ కంప్లైయింట్‌లు చేసిన) ఉన్నతాధికారులు వారికి వత్తాసు పాడి కాపాడుతున్నారు. అగ్రికల్చర్ కనెక్షన్‌ల కొరకు డి.డి.లు కడతామని హెల్పర్లు / గిల్పర్లు డబ్బు రూపేణా లేదా డి.డి. రూపేణా తీసుకొని డిస్కమ్ ఆఫీసులలో జమ చేయక సంవత్సరాల తరబడి వారి వద్దనే ఉంచుకొని వినియోగదారులను మభ్యపెడుతున్నారు. దీనిని నియంత్రించాలి.

దీని ప్రతి : CGM, RAC DCL గారికి సమర్పించనైనది.